నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
13 సోమవారం, మే 2024 పేజీలు: 08

# సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఎస్పీ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన కామనూరు, దొరసాని పల్లి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపులు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ప్రొద్దుటూరు డి.ఎస్పీ మురళీధర్, ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ రమణారెడ్డి, రూరల్ ఎస్.ఐ లు శివప్రసాద్, చిరంజీవి, క్విక్ రెస్పాన్స్ టీం పాల్గొన్నారు.

# పోలింగ్ అధికారుల కష్టాలు తీర్చేదెవరు?

## పోలింగ్ అయ్యాక తిరుగు ప్రయాణం ఎలా?

## బస్సులు ఏర్పాటు చేయాలంటూ పలువురు వినతి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: సోమవారం పోలింగ్ సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. పోలింగ్ కార్యక్రమం నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు కూడా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అయితే జిల్లాలో ఒక నియోజకవర్గము నుండి అధికారులు మరో నియోజకవర్గంలో పోలింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించ నున్నారు. మరి సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అయితే పోలింగ్ ముగిసిన తర్వాత మిగిలిన తంతు పూర్తి చేసి ఈవీఎంలు తరలించి తిరుగు ప్రయాణం అవ్వాలంటే రాత్రి 10 గంటలకు అయ్యే అవకాశం ఉంది. మరి ఆ సమయంలో పోలింగ్ అధికారులు తమ స్వస్థలాలకు వెళ్లాలంటే రవాణా ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సొంత వాహనాలు ఉన్నవారు ఎలాగోలా వెళ్లిపోతారని, మరి సొంత వాహనాలు లేని వారు పోలింగ్ కార్యక్రమం పూర్తిచేసుకుని 6లో

# ఓటరు దేవుళ్ల కరుణ ఎవరికో!




## ఈసారి భారీ పోలింగ్ కు ఆస్కారం - కట్టుదిట్ట ఏర్పాట్లు చేసిన అధికారులు

## ఇతర రాష్ట్రాల నుండి పోటెత్తుతున్న ఓటర్లు

## - ఏ పార్టీ తలరాత మారనున్నదో అని టెన్షన్ టెన్షన్...

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: నేడు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానుంది. పోలింగ్ కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నెల రోజులుగా లౌడ్ స్పీకర్లు మోత మోగించిన ప్రచారం పూర్తయి, నేడు ఓటర్ దేవుళ్ళ కరుణ కోసం పార్టీ ల అభ్యర్థులు వేచి ఉన్నారు. నెలరోజులుగా భారీ ఎండలను కూడా తట్టుకొని ప్రచారాలు ముగించుకొని, మేనిఫెస్టోలు, వాగ్దానాలు, విమర్శలు, ప్రతి విమర్శలు అన్ని ఎదుర్కొని ప్రజల దీవెనల కోసం తమ పై కరుని చూపేందుకు అభ్యర్థులు పోలింగ్ బూతులలో ఎదురుచూస్తున్నారు. అయితే గత ఐదు సంవత్సరాల వైసిపి పాలన, వారు అందించిన సంక్షేమ పథకాలు, మరోసారి వస్తే ఏమేమి చేయగలమని వైసిపి వారు వివరించగా, సూపర్ సిక్స్ తో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడడంతో మరి ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే. మరి సోమవారం నాడు జరగనున్న పోలింగ్ లో భారీ ఎత్తున పోలింగ్ నమోదయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం మెషిన్లు, అధికారులు చేరుకుని సర్వం సిద్ధం చేశారు.

### భారీగా ఇతర రాష్ట్రాల ఓటర్లు రాక

సోమవారం జరిగే పోలింగ్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాలలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఓటర్లు భారీగా తరలి రావడంతో ఈసారి ఇతర రాష్ట్రాల ఓటర్ల మనోగతంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఓటర్లతో పాటు, కొత్త ఓటర్లు, ఇతర రాష్ట్రాల ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొనటం, పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కూడా భారీ ఎత్తున 6లో

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం..!!

## ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు..


కడప డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికలకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

కడప, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికల పోలింగ్ కోసం వైఎస్ఆర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జిల్లా ఎన్నికల నిర్వహణా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేసింది. మరోవైపు శనివారం రాత్రి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. పోలింగ్ సిబ్బందికి 3వ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ స్టేషన్లకు డ్యూటీలను కేటాయించారు. సిబ్బందికి మొబైల్ మెసేజీల ద్వారా సందేశాలను కూడా పంపడంతో.. ఎన్నికల సిబ్బంది ఆదివారం ఉద యం 7 గంటల్లోగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో హాజరై.. ఎన్నికల సామాగ్రిని తీసుకుని వారికి పోలింగ్ కేంద్రాలకు.. ఆయా రూట్లలో వెళ్ళే వాహనాల్లో వెళ్లనున్నారు. కాగా.. మెటీరియల్ పంపిణీ సజావుగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాలు జారీ చేయడంతో... డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వర్షం వచ్చినా తడవకుండా షామియానాలకు వాటర్ ప్రూఫ్స్ ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఉదయం ఏడు గంటలకే వచ్చే ఎన్నికల అధికారులకి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలోనే వారికి టిఫిన్, ప్యాక్డ్ లంచ్ ఏర్పాట్లు చేయడం జరిగింది.

# మొదలైన ఎన్నికల సమరం

## సర్వం సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు

## పోలింగ్ బూత్‌లకు చేరుకున్న ఎన్నికల సామాగ్రి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల సమరం ఆరంభమయ్యింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సార్వత్రిక ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రానికే ఆయా పోలింగ్ బూతులకు ఎన్నికల సామాగ్రి చేరుకుంది. పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల పిఓ, ఏపీఓ, ఇతర సిబ్బందికి అవసరమైన సామాగ్రిని ఎన్నికల అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్ల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డిఎస్పీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం లోని అన్ని బూత్ లతో పాటు ప్రత్యేక పోలీస్ 6లో

# నిజాయితీగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే సమయం ఆసన్నమైన వేళ

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సాధారణ ఎలక్షన్స్ కొన్ని గంటలలో జరుగుతున్న వేళ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యవాదులు విజ్ఞప్తి చేస్తున్నారు కాలం మారుతున్న వేళ రాజకీయాలు అసహ్యించుకునే స్థాయికి వచ్చాయని ప్రలోభలపర్వం విపరీతంగా తయారైందని 1960, 70 ,80 కాలంలో రాజకీయాలలో ఓటుకు నిజాయితీగా వేసేవారిని అలనాటి రోజులు ప్రజాస్వామ్యాన్ని ఎంతో హుందాగా బ్రతికిస్తూ వచ్చాయని నేటి సమాజం ఓటరు ప్రలోభాలకు లొంగడం జరిగితే మాత్రం భవిష్యత్తులో ప్రజా స్వామ్యానికి పెను ప్రమాదం తప్పదని అలాంటి పరిస్థితుల్లో పూర్తిగా మార్పు రావాలని ఎవరైతే ప్రజల సమస్యల పట్ల ప్రజల పట్ల పోరాడి హుందాగా వ్యవహరిస్తారో అలాంటి వారిని ప్రజాప్రతితులుగా ఎన్నుకుంటారు ప్రజా స్వామ్యంలో ప్రజలకు సరైన రీతులో పరిపాలన చేస్తారని ఓటరు ఆలో చించి ఓటు వేయాలని అలా లేని పరిస్థితులలో ప్రజలు చాలా ఇబ్బం దులు పడతారని ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు ఓటు చాలా విలువైనది పవిత్రమైనది మంచివారికి ఓటు వేస్తే మంచి జరుగుతుంది చెడు వారికి ఓటేస్తే చెడు జరుగుతుంది అనే నానుడి ప్రజాస్వామ్యానికి పునాది అని భారతదేశంలో ఒకప్పుడు ప్రజాస్వామ్యంలో వ్యక్తిని చూసి ఓటు వేసే వారిని అలాంటి రోజులు ఇప్పుడు కూడా వచ్చి ప్రజలలో మార్పు వచ్చి మంచి పరిపాలన అధ్యక్షులను ప్రోత్సహించాలని కోరడం జరిగింది. రేపు జరగబోవు ఎలక్షన్స్‌కి సర్వం సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలియజేయడం జరిగింది

# ఇంటి దొంగల దెబ్బ ఎవరికో?

### పోలింగ్లో బయటపడనున్న అసలు రూపాలు

### డబ్బులు పంపిణీలను చేతివాటాలు

### ఎవరికి కక్కుర్తి ఎవరు బలవుతారో?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేరనే సామెత ప్రస్తుత ఎన్నికల్లో నిజం కాబోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. పలు పార్టీలలో అన్ని తామే అంటూ హంగామా చేసిన వారే చివరి క్షణాలలో చేతులెత్తేసి అవకాశాలు ఉండడంతో పలు పార్టీలలో గూబులు కనిపిస్తుంది. మరి కొంతమంది అయితే ఐదేళ్లుగా రాని అవకాశం ఎన్నికల చివరి సమయంలో రావడంతో నోట్ల పంపిణీలను భారీగానే చేతివాటం చూపించారు. మళ్లీ ఈ అవకాశం వస్తుందో లేదో అని కాసుకు కూర్చున్న కొందరు నాయకులు తీరుతో ప్రధాన పార్టీలలో పోలింగ్ టెన్షన్ కనిపిస్తుంది. వారు చేసిన కక్కుర్తి పనుల వలన గత కొంతకాలంగా పార్టీలు పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్రామాలలో పార్టీల కార్యకర్తలకు ఎప్పుడు ఒక పని కూడా నాయకులకు ఎన్నికల కీలక ఘట్టం అప్పగించడంతో పలువురు తమ వక్ర బుద్ధిని చాటుకుంటూ తమపై నమ్మకం పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ నమ్ముకున్న వారిని నట్టేట ముంచేందుకు సిద్ధమయ్యారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలోని అనేక నియోజక వర్గాలలో ఇలాంటి ఇంటి దొంగలు అన్ని పార్టీలలో ఉన్నారని, మరి ఈ ఇంటి దొంగల వల్ల ఏ పార్టీకి ఏఏ ప్రాంతంలో ఇబ్బందులు ఎదురవుతాయో, వీరి దెబ్బకు ఏ పోలింగ్ కేంద్రంలో ఓట్లు అటు ఇటు అవుతాయో అని పలువురు చర్చించుకుంటున్నారు. మరి చూడాలి ఇంటి దొంగలను నమ్మిన ఇంటి పెద్దల పరిస్థితి ఏంటో.

# రాజుపాళెంలో మహిళా ఓటర్లు అధికం



రాజుపాళెంమేజర్ న్యూస్ ప్రొద్దుటూరు నియో జకవర్గం శాసనసభ కడప పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి రాజుపాళెం మండలంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మండలంలోని 33 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పురుషులు 12,261 వేలు మహిళలు 12,885 వేలు ఓటర్లుగా నమోదయి ఉన్నారు. మండలానికి అంతటి కలిపి25,146 వేల మంది తమ ఓటు హక్కును సోమవారం జరిగే ఎన్నికల్లో వినియోగించు కోనున్నారు ఆదివారం సాయంత్రానికి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు పోలింగ్ సిబ్బంది చేరుకున్నారుఈ ఎన్నికల్లో 10 పోలీస్ మొబైల్ టీంలు పర్యవేక్షించ నున్నారు. డిఎస్పి ఇద్దరు సిఐలు నలుగురు ఎస్సైలు 100కు పైగా పోలీస్ సిబ్బంది ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ ఎన్నికల విధుల్లో పాల్గొంటారు ఇప్పటికే గ్రామాల్లో పోలీసు గస్తీ ముమ్మరం చేశారు

# ఓటు హక్కు సద్వినియోగం మనందరి బాధ్యత

### నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్

కడప, మే 11: "ఓటు హక్కు సద్వినియోగం మనందరి బాధ్యత" అని మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఓటరూ ఓటు వేసేందుకు తరలి రావాలని... జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్య వేక్షకులు, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఓటు హక్కు విలువను చాటి చెప్పేందుకు, కొత్త ఓటర్లను ప్రోత్సహించడంతో పాటు.. ఓటింగ్ నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేయడమే సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టర్ పార్టీసిపేషన్ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. 18 సంవత్స రాలు నిండిన వారంతా ఓటు హక్కును పొంది, బాధ్యతగా.. ఓటుహక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా.. అమూల్య మైన, విలు వైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజాస్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలన్నారు. మే 13న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో 2019వ సంవత్సరం కన్నా ఎక్కువ శాతం ఓటింగ్ నమోదు కావాలని పిలుపు నిచ్చారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజు ఓటు వేసేందుకు తరలిరావాలని యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.

# అగస్త్యేశ్వరాలయంలో శంకర జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణ నడి బొడ్డున ఉన్న అగస్త్యేశ్వరా లయంలో శంకర జయంతి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామునుండే శంకరా చార్యుల వారికి మహాన్యాస ఏకా దశ రుద్రాభిషేకములు విశేషార్చ నలు శంకరాచార్యుల వారికి విశేష హెూమము విశేషంగా అరుద్రా నక్షత్రం కలసి రావడం చేత అగస్త్యేశ్వర స్వామి వారికి ప్రీతిగా మృత్యుంజయ హెూమాలను ఈఓ అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు పాఠశాల గురువు విద్యార్థిలచే ఘనంగా జరిగాయి.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్రదాయాల సమా హారం డా. వైయస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్, పులివెందుల లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.50గంటల గంటల నుండి రాత్రి 8.00గంటల వరకు నాట్యాచార్యులు శ్రీమతి ఎస్.విజయశాంతి(సీఎం అవార్డు గ్రహీత), ముద్ర డ్యాన్స్ స్కూల్, కడప వారి చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. మూషికవాహన్ మోదకహస్త అంటూ సాగే ఈ పాటతో మొదలై బృందావనమాలి రారా మా ఇంటికి ఒకసారి, ఎల్లువొచ్చి గోదారమ్మ ఎల్లకిల్లా పడ్డాదమ్మో , వేయి నామాలవాడ, తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో నాట్యాచార్యులు శ్రీమతి ఎస్.విజయశాంతి, పరిపాలన అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల వారి జయంతి



పీలేరు మేజర్ న్యూస్ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల వారి జయంతిని పురస్కరించుకుని పీలేరు బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు నందు ఆదివారం ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి, మహిళలచే లలితా సహస్రనామావళి, భజన కార్యక్రమములు జరిగినవి. ఈ కార్యక్రమంలో శంకర భగవత్పాదుల వారి చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి మంగళ నీరాజనములు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు తెనాలి శేషగిరిరావు మాట్లాడుతూ సమాజమునకు భగవంతులపై భక్తి శ్రద్ధలు కల్పించుతూ శ్రీ శంకరాచార్యులు వారు బోధనలు చేయుచూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేయుచూ హిందూ ధర్మము గురించి అద్వైత బోధనలు తెలియజేసినారన్నారు. సంఘ కార్యదర్శి ఉద్యా పణీంద్ర శర్మ మాట్లాడుతూ మనం ఇప్పుడు చెబుతున్న లలితా సహస్రనామావళి, భజగోవిందం, శివానందలహరి, సౌందర్య లహరి శ్రీ శంకరాచార్యుల వారు తెలియజేసినదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రిటైర్డ్ ఎంఈఓ రెడ్డి సుబ్రహ్మణ్యం, సూత్రము కిరణ్ కుమార్ శర్మ, అప్పి స్వామి, ఆనంద్ స్వామి, కృష్ణ ప్రసాద్ స్వామి, సంతోష్ స్వామి, తెనాలి గిరిధర్ రావు, శ్రీకాంత్, లలితాంబ, రెడ్డి భావిక, మధుబాల, భరత్ పాల్గొన్నారు.

# నేడు జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి ప్రసాద్

### భారీగా మోహరించిన పోలీసు బలగాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : నేడు అనగా సోమవారం జరిగే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆది వారం ఆయన మాట్లాడుతూ మద నపల్లి పట్టణం, గ్రామీణ ప్రాంతా లలో గల పోలింగ్ కేంద్రాల వద్ద ఎటు వంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించడం జరిగిందన్నారు. ఓటర్లకు అన్నిరకాల వసతులు కల్పించామన్నారు.ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాల వద్దకు అన్ని పార్టీల నాయకులకు అనుమతులు లేవన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం పోలింగ్ కేంద్రం నుండి వెళ్లిపోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# ఎన్నికల ఓటింగ్‌కు సర్వం సిద్ధం

### భారీగా పోలీసు బందోబస్తు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం వ్యాప్తంగా 54 పోలింగ్ స్టేషన్ నందు జరిగే ఓటింగ్ ప్రక్రియకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 44516 మంది ఓటర్లు 54 పోలింగ్ స్టేషన్ నందు ఓటు హక్కు వినియోగించుకోనన్నారు. 54 పోలింగ్ స్టేషన్ నందు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ హుస్సేన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఓటలు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న పోలింగ్ స్టేషన్ అధికారులతో చర్చించి సమస్యలు తలెత్తుకున్న చూడాలని ఎమ్మార్వో ఎండిఓ తెలిపారు.

# నైట్ మిల్లన్ మిల మిల..!

## పేదల బ్రతుకు వేలవేల...! రాత్రి పగలు తేడా లేకుండా సాగుతున్న మట్కా

## హైటెక్ హంగులతో విస్తరిస్తున్న మట్కా మహమ్మారి

బద్వేలు మేజర్‌న్యూస్: మనిషిని బ్రతికించేది ఆశ మనిషి జీవితం మొత్తం ఆశల హరివిల్లుమయం అయితే ఆశ దురాశగా మారితే మాత్రం ఇబ్బందులు తప్పవు దురా శ అనే చిన్న బలహీనతను అడ్డం పెట్టుకొని సులభంగా డబ్బులు సంపాదించాలనే వ్యామోహంతో తెలియకుండానే మట్కా ఉచ్చులో చిక్కి పేదలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. రూపాయకు 80 రూపాయలు పొంద వచ్చు అనే పేరాశ పేదల బతుకులను ఆర్థికంగా పతనా వస్థకు చేరుస్తుంది ఒకప్పుడు వ్యవస్థీకృత నేరంగా చాటు మాటున సాగే మట్కా వ్యాపారంలో బడా నేతలు పోలీసుల సహకారం పుష్కలంగా ఉండేది ఒక దశలో పోలీస్ శాఖ మట్కా మహమ్మారిపై ఉక్కు పాదం మోపడంతో పట్ట ణంలో మట్కా సంస్కృతి దాదాపు మాయమైంది మళ్లీ తలెత్తిన ఈ విషసంస్కృతి ఈసారి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని చాప కింద నీరుల ముగ్గురు ఫంటర్లు ఆరుగురు బీటర్లు చందంగా సాగుతుంది.

**ఇంతకీ ఏమిటి ఈ నైట్ మిలన్**

ఉత్తరప్రదేశ్ కేంద్రంగా నడిచే ఈ మట్కా వ్యా పారం దక్షిణా ది లో దాదాపు విస్త రించింది బడానేతల అండదండలతో సాగే ఈచీకటి, వ్యాపారానికి అడ్డువచ్చే పోలీసులను నెల మామూళ్లతో యదేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒక్కసారి తగిలిం దంటే చాలు వందసార్లు డబ్బులు పోగొట్టుకున్న మట్కా కట్టేవాడు పట్టించుకోడు తామేదో గణిత శాస్త్రవేత్తలను అ యినట్లు పట్టి ముందు వేసుకుని లెక్కలు కట్టి మరీ మట్కా ఆడుతుంటారు. వ్యాపారం వెధవదైన మనము మెచ్చుకో వలసిన నీతి సూత్రం ఇందులో ఉంది అదేమిటంటే ఓపెన్ క్లోజ్ అనే రెండు విభాగాలలో సాగే ఈ ఆటలో మట్కా తగిలితే మటుకు ఎక్కడి నుంచి వస్తుందో ఎవరిస్తారు తెలియదు గానీ గెలిచిన వారికి తమ కమిషన్ మినహాయించుకుని బీటర్ డబ్బులు విజేతకు అందజేస్తారు గెలిస్తే చాలు పక్క చేతికందే డబ్బుపై వ్యామో హంతో ప్రతిరోజు తాము ఎంత పోగొట్టుకుంటున్నాడు తెలియని స్థితిలో మట్కా వ్యసనానికి బానిసైన వారు కనిపిస్తారు ఇంకా చెప్పాలంటే వీరి ఇదంతా ప్రత్యేక మైనలోకం సాధారణ ప్రజలకు దూరంగా ఇద్దరు మట్కా ఆడేవాళ్లు కూర్చుని నేను పలాన రోజు ఫలానా నెంబర్ కు వేశాను అయితే సదరసంఖ్యకు ఆపోజిట్ సంఖ్య గెలిచింది కాబట్టి నేను కొద్దిలో పోగొట్టుకున్నాను మరోమారు నా అదృ ష్టాన్ని పరీక్షించుకుంటాను అని చెప్పుకోవడమే కాదు గతంలో గెలవబడిన నెం బర్లను చూపుతూ చార్ట్ ప్రకారం ఇక్కడ ఒక సంఖ్య తగ్గింది అక్కడ మూడు నాలుగు సంఖ్యలు పెరిగాయి అంటూ ఏవేవో పిచ్చి లెక్కలు వేసుకోని మొత్తానికి ఒక సంఖ్యను ఫైనల్ చేసుకొని ఆ నెంబర్‌కు డబ్బులు కడతారు దీనికి తోడు మట్కాలో డబ్బు గెలుచుకున్న వారికి మంచి ప్రచారం ఇవ్వడం వల్ల మరికొం దరు సైతం ఈజీ మనికి అలవాటు పడి ఆకర్షితులవుతున్నారు వేళల్లో లక్షల్లో సాగే ఈ మట్కా వ్యాపారంలో గెలిచినవాడు ఒకడుంటే పోగొట్టుకున్న వారు 80 మంది ఉంటారనే సూత్రాన్ని విస్మరించి పేదలు మట్కా మహమ్మారి పాలపడుతు న్నారు. బీటర్లకు ఫంటర్లకు తమ కమిషన్ మినహాయించి మాత్రమే గెలిచిన వారికి డబ్బులు ఇచ్చే అవకాశం ఉండడంతో తమ ఆదాయానికి ధోకా ఉండద ని ఎప్పుడైనా పోలీసులు పట్టుకుంటే ఏదో విధంగా మాట్లాడి నెలమాముల పరిధిలోకి సదరు అధికారిని తెచ్చి తమ వ్యాపారాన్ని తాము చేసుకుంటూ పోతు న్నారు. పోలీసులు సైతం హైటెక్ మట్కా ముందు చేతులెత్తేస్తున్నారు ఎందు కంటే మట్కా బీటర్ల దగ్గర పంటర్ల దగ్గర మట్కా చీటీలు మట్కా చార్టులు పట్టు బడిన నిందితుల లభించేవి వీటి ఆధారంగా కేసులు నమోదు చేసేవారు ఇప్పు డంతా హైటెక్ చేతిలో ఆండ్రాయిడ్ మొబైల్ ఉంటే వాయిస్ సెర్చ్‌లో తమకు కావలసిన మట్కా కంపెనీ పేరు వివరాలు అడిగితే అరచేతిలో అన్ని అందు బాటులోకి వస్తాయి ఎంచక్కా తమకు కావలసినంత సేపు చూసుకొని తరువాత డిలీట్ చేస్తూ ఉంటారు మట్కా కట్టేవారు సైతం చార్టులు సెల్ ఫోన్లలో చూసు కుని తమకు కావలసిన నెంబర్లు ఎంపిక చేసుకుంటున్నారు. ప్రధానంగా పట్ట ణంలోని మెయిన్ బజార్ చివరన తర్వాత పూలబావి వీధిలో మట్కాకు సంబం ధించిన మట్కా కేంద్రాలు ఉండేవి అక్కడి నుంచి విస్తరించి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలోకి రామాంజనేయ నగర్ పరిసర ప్రాంతాల్లోకి వేగంగా విస్తరించింది అడపాదడపా పోలీసులు దాడులు జరుపుతున్న చెట్టుకు కొమ్మలు కత్తిరించిన చందంగా మళ్లీ మొలకెత్తుతూనే ఉన్నాయి. బలమైన వేర్లు కలిగిన ఈ మట్కా మహమ్మారి వృక్షం కొత్త హంగులతో పేదల జీవితాలతో ఆడుకుం టూనే ఉంది ఇంకా బాధపడవలసిన అంశం ఏమిటంటే ఒకప్పుడు కేవలం పురుషులు మాత్రమే మట్కా ఆడేవారు ఇప్పుడు కొందరు మహిళలు సైతం తమ రోజువారి ఆదాయంలో మట్కా కడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి పటి ష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పరిచి క్షేత్రస్థాయి నుండి మట్కా మహమ్మారిని నిర్మూ లించేందుకు జిల్లా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




| | | |
|---|---|---|
| सोमबार 22-11-2021 | 6×5 7×4 | 76×40 130×118 |
| मंगलवार 23-11-2021 | 4×5 3×2 | 30×58 256×357 |
| बुधवार 24-11-2021 | 0×4 7×2 | 73×23 223×246 |
| गुरुवार 25-11-2021 | 0×5 8×3 | 39×94 247×126 |
| शुक्रवार 26-11-2021 | 1×6 9×2 | 93×43 469×446 |
| शनिवार 27-11-2021 | 7×6 9×8 | |

# ఎన్నికల నిబంధనలతో మద్యం ప్రియులకు చిక్కులు...!



బద్వేలు మేజర్ న్యూస్: విషాన్ని కూడా అమృతంగా భ్రమింపచేసి అమ్మి సొమ్ము చేసుకోవడమే ప్రభుత్వాల ఆర్థిక కిటుకు మద్యం బాటిల్లపై మద్యపానం ఆరోగ్యానికి హానికరం అంటూ చట్టబద్ధమైన హెచ్చరికను ముద్రించి చేతులు దులుపుకుంటూ మరోవైపు అదే మద్యాన్ని అమ్మి జేబులు నింపుకోవడం ఆధునిక పరిపాలన పద్ధతిలో ఒక భాగం అయిపోయింది ఇంకా చెప్పాలంటే మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన రాబడిని తాము సంక్షేమ పథకాల కోసం వినియో గిస్తున్నామని నిసిగ్గుగా చెప్పుకునే నేతలు రాజ్యాంగ ఆదేశిక సూత్రాలను మర్చిపోయారు.ప్రస్తుతం మన నేతలు మరో అడుగు ముందుకు వేసి తామే మద్యాన్ని ఉత్పత్తి చేస్తూ అమ్మకాల వివరాలు తెలియకుండా డిజిటల్ పేమెంట్ పద్ధతికి స్వస్తి పలికి నగదు రూపంలో లావా దేవీలు నిర్వహిస్తూ కోట్లు దండుకుంటున్నారు ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకొని చివాట్లు పెట్టే వరకు మద్యం అమ్మకాలు అన్ని నగదు రూపంలోనే జరిగాయి అంటే మత్తు డబ్బు నేతల జోబులు నింపుతుందని ఇందుకు సంబంధించి లెక్క పక్క లేకుండా యదేచ్ఛగా దొరికినంత సొమ్ము దండుకున్నారని వేరే చెప్పనవసరం లేదు అడుగడుగునా నిబంధనలకు తీలోదకాలు ఇచ్చి నాసిరకం మద్యంతో మందుబాబుల జీవితాలతో చెలగాట మాడుతున్న నేతలకు కాసుల గలగల తప్ప గాల్లో కలుస్తున్న ప్రాణాలు గురించి లెక్కించే తీరిక లేకుండా పోయింది. ఏతవాత మూడు పువ్వులు ఆరు కాయ లుగా నేతలకు లాభాలు తెచ్చి పెడుతున్న మద్యం అమ్మకాలపై ఎన్నికల కోడ్ ప్రభావం కొత్తగా ఏర్పడిన నిబంధనలు ఎన్నికలలో మద్యం ప్రభావాన్ని తగ్గించే దిశగా ఎన్నికల కమిషన్ చేపట్టిన కొత్త నిబంధనలు యదేచ్ఛగా మద్యానికి అలవాటు పడిన మందు బాబులకు కొత్త చిక్కులు తెచ్చిపెట్టాయి.ప్రభుత్వం మద్యం దుకాణాలు రాత్రి 9 గంటల వరకు ఆ తరువాత 11 గంటల వరకు బార్లను నిర్వహిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలు వేలాది కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఆదాయంగా సమకూర్చి పెట్టాయి ప్రస్తుతం కొత్తగా దారి చేయ బడ్డ నిబంధనల ప్రకారం మద్యం షాపుల నిర్వహణ సమయాన్ని ప్రక్కనపెట్టి రోజువారి ఆదాయాన్ని సగటున లెక్కించి అంతమేరకు మాత్రమే మద్యం అమ్మకాలు చేయాలని ఎన్నికల కమిషన్ కొరడా జలుపించడంతో సంవత్సరాలుగా తాగుడుకు అల వాటు పడ్డ బడుగు జీవుల పాలిట పిడుగుపాటు అయింది కొనుగోలు సామర్థ్యం కలిగిన ఖరీదైన మద్యం ప్రియులు బార్లలో మద్యాన్ని కొనుగోలు చేస్తూ ఆంక్షలు ఉచ్చులో చిక్కకుండా ఆనందిస్తుంటే తక్కువ ధర కలిగిన చీప్ లిక్కర్ మద్యస్థమైన బ్రాండ్లను వినియోగించే పేద మధ్యతరగతి మద్యం ప్రియులు మాత్రం బార్ల ధరల భారాన్ని భరించ లేక మతమతమవుతున్నారు. పోనీ ఉదయాన్నే మద్యాన్ని కొనుగోలు చేసి తమకు బుద్ధి పుట్టినప్పుడు సేవించాలను కునే వినియోగదారులు ప్రభుత్వం మద్యం దుకాణం నుండి క్వాటర్ కు మించి కొనుగోలు చేయలేకపోవడం ఒకవేళ కొనుగోలు చేసిన రెండు క్వార్టర్లకు మించి మద్యం తీసుకొని ఇంటికి వెళదామంటే పోలీసుల తనిఖీలలో పట్టుబడితే అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుందని మద్యం ప్రియులు వాపోతున్నారు మరికొందరైతే ప్రభుత్వాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు తమ ధనమానప్రాణాలను వెచ్చించి పాటుపడుతున్న ప్రభుత్వం ఏమాత్రం కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా కొత్త నిబంధనలతో మద్యం షాపుల వద్ద మందుబాబులు తరచూ ఘర్షణ పడుతుండడం ఇటీవల కనిపిస్తుంది ఎన్నికల నిబంధనలు ప్రకారం 11వ తేది సాయంత్రం నుండి మూసివేశారు. దీంతొ మందు ప్రియలు అధిక రేట్లు పెట్టి బ్లాక్ మార్కెట్‌లో కొని మరి సేవిస్తున్నారు.

# చెరగని సిరా ఇతరులకు అందుబాటులో ఉంటుందనేది తప్పుడు ప్రచారం

**ఇతర సిరా ద్వారా ఓటర్ల వేళ్ళపై మార్కు చేస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్ : చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్ళపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును వినియోగించుకోకుండా చూడాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతున్నది అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నది. చెరగని సిరా ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, ఈ సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని, మరెవరికీ ఇది అందుబాటులో ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. ఈ సిరా భారతీయ ఎన్నికల సంఘం వద్ద కాకుండా ఇతరులు ఎవరికైనా అందుబాటులో ఉంటుందనేది తప్పుడు ప్రచారం అన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం . అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ... చెరగని సిరాపై సోషల్ మీడియాలో అవుతున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని, ఎవరైనా ఇతర సిరా ద్వారా ఓటర్ల వేళ్ళపై మార్కు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కడప జిల్లాలోని ఓటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల దృశ్యాలు


బద్వేలులో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు


జమ్మలమడుగులో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు


మైదుకూరులో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు


ప్రొద్దుటూరులో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు


కమలాపురంలో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు


కడప ఆర్ట్స్ కాలేజీలో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు

# అన్నమయ్య జిల్లాలోని ఓటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల దృశ్యాలు


రాయచోటి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఓటింగ్ కోసం ఏర్పాట్లు పరిశీస్తున్న ఎన్నికల అధికారులు


పీలేరు పోలింగ్ స్టేషన్లకు ఈవిఎంను తరలిస్తున్న ఎన్నికల అధికారులు


ఎన్నికల విధులకు తరులుతున్న మహిళా అధికారులు


రైల్వే కోడూరులో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్తున్న సిబ్బంది

# అంజాద్ భాషాను, అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



కడప సిటీ మేజర్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా ను ఎం పి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,బేడ బుడగ జంగం నాయకులు పస్తం అంజి కోరారు ఎస్ ఆర్ సీపీ కడప జిల్లా అధ్యక్షులు కడప,రాజంపేట రీజనల్ కోఆర్డినేటర్ కే సురేష్ బాబు పిలుపు మేరకు నగరంలోని 48డివిజన్ బుడగ జంగం కాలనీ స్థానిక కార్యాలయం నందు ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లా డుతూ ఎంపీ అభ్యర్థి వై ఎస్ అవినాష్ రెడ్డిని కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బీ అంజద్ బాషాను కడప నగర జిల్లా లో ఉండే బేడా బుడగ జంగం ప్రజలు మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పస్తం అంజి కోరారు గత ప్రభుత్వాలు బుడగ జంగాలు కమ్యూనిటీ వారిని పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు మన వైసీపీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బేడ బుడగ జంగం ప్రజలను గుర్తించి జగనన్న చేయూత అమ్మ ఒడి విద్యా దీవెన వసతి దీవెన బుడగ జంగాల ప్రజలకు పక్క గృహాలు అనేక రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే నని చెప్పారు బుడగ జంగం ప్రజలు లబ్ధి పొందారని చెప్పారు ఎన్నో రోజుల నుంచి తమ కులానికి ఎస్సి సర్టిఫికెట్స్ రావాలని ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్యను జగన్ ప్రభుత్వంలో ఫలించిందని చెప్పారు ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్లో ఆమోదం పొంది కేంద్రానికి నివేదిక పంపించిన ఘనత ఈ ప్రభుత్వాని దేఅనని ఆయన కొనియాడారు ఇన్ని మేలులు చేసిన ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు జిల్లా ప్రజలు కచ్చితంగా మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకే వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని చెప్పారు కడప జిల్లా ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ భాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవా లని బేడ బుడగ జంగం ప్రజలకు పస్తం అంజి పిలుపునిచ్చారు ఈ సందర్బంగా స్థానిక బుడగ జంగం కాలనీ నాయకులు. కే లక్ష్మమ్మయ్య డి రాముడు సి వెంకటయ్య పి ఆంజనేయులు కే మంతయ్య పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ వెనుకబాటుతనానికి కారణాలేంటి?

## - మేధావులు,ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలి

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ వెనుకబాటుతనానికి కారకులు ఎవరని,మేధావులు,ఓటర్లు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఐ,సిపిఎం,ఆప్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని,విభజన తర్వాత ఏపీని తెలుగుదేశం ఒక పర్యాయం, వైకాపా ఒక పర్యాయం పాలించా యన్నారు. అయితే ఏపీకి ప్రత్యేక హెూదా,ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ తదితర హామీలు మరుగున పడిపోవడానికి కారకులెవరని ప్రశ్నించారు.అటు కేంద్రంలోని బిజెపి,ఇటు రాష్ట్రంలోని వైసిపి,టిడిపి,జనసేన నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రాకులాడుతున్నారు కానీ, ఏపీ ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించ లేదని విమర్శించారు.వీటిని దృష్టిలో ఉంచుకొని తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన ఓటర్లకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. అలాగే అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అనంతరం సిపిఎం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం చేయడం సిగ్గుచేటన్నారు. అధికార వైసీపీ,ప్రతిపక్ష టీడీపీ పార్టీలు ఏపీ ప్రయోజనాలను కేంద్రం ముందు తాకట్టు పెట్టాయని విమర్శించారు. కావున నేడు జరిగే ఎన్నికలలో బీజేపీ దాని మిత్రపార్టీలైన తెలుగుదేశం జనసేన పార్టీలను అలాగే నిరంకుశ వైయస్సార్సీపీని ఓడించి,ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని తద్వారా ద్వారా ఏపీ ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎస్.కే.బాషా, మీనా కుమారి,ముబారక్ ఖాన్,మహబూబ్ పీర్, ఆప్ నాయకులు కృష్ణమూర్తి, సిపిఐ నాయకులు మురళి పాల్గొన్నారు.

# మదనపల్లెలో 1500 మందితో పోలీస్ బందోబస్తు



మదనపల్లె మేజర్ న్యూస్ : మదనపల్లెలో 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మదనపల్లె జడ్పీ హైస్కూల్లో ఆయన మాట్లాడుతూ.. గ్రామ, పట్టణ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగంచుకునే విధంగా అన్ని రకాల భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పారామిలటరీ, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, హెూంగార్డులు, మాజీ సైనికులు, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు మొత్తం 1500 మందితో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాలు, మొబైల్ స్ట్రైకింగ్ ఫోర్సు, వీడియో కవరేజీ పోలీస్ మొబైల్ వాహనాలు, మైక్రో అబ్జర్వర్లు వంటి వారితో బందోబస్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసాద్ రెడ్డి, సిఐలు వల్లి భాష, యువరాజు, ఎన్ శేఖర్, సద్గురుడు ఉన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



ములకలచెరువు, మేజర్ న్యూస్, మే 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13వ తేదీ సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అధికారులు తంబళ్ల పల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని తంబళ్లపల్లి, పిటిఎం, బి కొత్తకోట, ములకల చెరువు, కురబలకోట, పెద్దమండెం మండలాలలో 236 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 60 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా అధికారులు గుర్తించారు.ఈ పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 1136 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాచింగ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6 మండలాలలో 224802 మంది ఓటర్లు ఉండగా, అందులో 110627 మంది పురుషులు, 114163 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు పోలింగ్ బూతులలో ఓటింగ్ నిర్వ హిస్తు న్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా గ్రామాలలో పోలీసు బందో బస్తుతో బాటు రాత్రి వేళల్లో గస్తీ ఏర్పాటు చేసినట్లు సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు.

# ఎన్నికల కొరకు దివ్యాంగులకు పది వీల్ చైర్స్ పంపిణి

## వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె మున్సిపల్ కమీషనర్ మరియు మదనపల్లె కలెక్టర్ ఆఫీస్ సీసీ విన్నపము చేయగా,ఎలక్షన్ కమిషన్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి,అన్నమయ్య జిల్లా వయో వృద్దులు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ అధికారి కృష్ణ కిషోర్ సహకారం తో వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి పది వీల్ చైర్లను అమ్మచెరువుమిట్ట వెల్ఫేర్ ఆఫీసర్ వై.విజయ్ కుమార్ మరియు పి.గణేష్ కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దివ్యాంగులు, వృద్దులు ఎవరైనా అవసరమైన వారు ఓటు వెయ్యడానికి పోలింగ్ కేంద్రాలకు ఈ వీల్ చైర్లను వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నందు వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, అమ్మచెరువుమిట్ట వెల్ఫేర్ ఆఫీసర్ వై.విజయ్ కుమార్ పి.గణేష్ పాల్గొన్నారు.

# ఓటర్లకు ఓటర్ స్లిప్పు అందజేయాలి

రామాపురం మేజర్ న్యూస్:ఎన్నికల అధికారులు జారీ చేసిన ఓటర్ స్లిప్పులను సంబంధించిన ఓటర్లకు వెంటనే చేర్చాలని రామాపురం ఎన్నికల అధికారి తహశీల్దార్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎల్ఓల పరిధిలో ఉన్న ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులు ఇదివరకే చేరాయని వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసి వారి దగ్గర సంతకాలు చేయించుకోవాలని సూచించారు.

## ఆది, భూపేష్‌ల విజయం కోసం తలనీలాల సమర్పణ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గ కూటమి అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిలు 2024 ఎన్నికలలో భారీ మెజార్టీతో విజయం సాధించాలని తిరుమల తొలిగడపైన దేవునికడప శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మైలవరం మండలం బిజెపి అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు వారి సతీమణి హుస్సేనమ్మ ఆయన సంతానం సాత్వికారాయల్, కీర్తిరెడ్డిలు స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇద్దరు నాయకులు గెలవాలని కోరుకుంటూ దేవునికడప వెంకటేశ్వర స్వామికి మైలవరం మండల బిజెపి అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు తలనీలాలు సమర్పించారు.

## మాతృమూర్తులకు వందనం : ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: మాతృమూర్తులకు వందనం అభివందనమని రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మాతృమూర్తుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని పట్టణంలోని లూథరన్ చర్చిలో సంఘ పెద్ద పాలెం భాను ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంలోని మహిళలందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అందరికీ అభివందనాలు తెలియజేశారు. సమాజంలో మాతృమూర్తులు లేకుంటే సమాజమే లేదని ఆయన అన్నారు. అనంతరం పాల్గొన్న పలులందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహదేవ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివ సాయి, సంఘస్తులు ప్రకాష్, సాల్మన్, రత్నం, పాస్టర్ విక్టర్‌తో పాటు సంఘం మహిళలు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు భారీ పోలీసు బందోబస్తు



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 251 పోలింగ్ కేంద్రాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్.ఐ. హృషి కేశవ రెడ్డి తెలిపారు. కమలాపురం నియోజకవర్గం మొత్తం 1200 మంది పోలీస్ బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 1200 మంది పోలీసు బలగాలతో అడిషనల్ ఎస్పీ డిఎస్పీలు సిఐలు ఎస్సైలు బందోబస్తులో పాల్గొంటారని, ఒక అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డిఎస్పి లు ,10 మంది సీఐలు ,15 మంది ఎస్ఐలు, 400 మంది సివిల్ పోలీసులు 300 మంది సెంట్రల్ బలగాలు 100 మంది తమిళనాడు బలగాలు ఎన్సిసి, ఎన్ ఎస్ ఎస్ బలగాలు 200 మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అల్లర్లు సృష్టిస్తే బహిష్కరణతో పాటు కఠిన చర్యలు ఉంటాయని అడిషనల్ ఎస్పి తెలిపారని ఎస్.ఐ. హృషి కేశవ రెడ్డి పేర్కొన్నారు.

## వైసిపి నాయకులు జనసేనలో చేరడం అవాస్తవం

### వైకాపా మండల ఇన్‌చార్జ్ ముస్తాక్



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం అప్పయ్యరాజుపేట పంచాయతీ పెరియవరం అరుంధతి వాడకి చెందిన వైసిపి వారు జనసేనలో చేరారని చెప్పడం పూర్తిగా అబద్ధమని పుల్లంపేట వైకాపా మండల కన్వీనర్ ముస్తాక్ తెలియజేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భోజనానికి అని పిలిచి పార్టీలో చేరారని ప్రచారం చేయడం హాస్యాస్పదమని, మరి వారు జనసేనలో చేరి ఉంటే ప్రస్తుతం తన దగ్గర వైకాపా కండువాలతో ఎందుకు ఉంటారని, కేవలం ప్రజలను మధ్య పెట్టేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని, పెరియవరం కు సంబంధించి ఎవరు కూడా జనసేనలో చేరలేదని, చేరబొమని రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని, దళితులకు మంచి చేసిన ప్రభుత్వాన్ని కాదని ఇతర పార్టీలో చేరే ఉద్దేశం ఎవరు చేయరని ఆయన తెలియజేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, అతి త్వరలోనే మరోసారి వైకాపా ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## మొదలైన ఎన్నికల సమరం

మొదటిపేజీ తరువాయి

సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. ఏదైనా బూత్ వద్ద ఆందోళనలు కానీ ఇతర సంఘటనలు జరిగినప్పుడు వెంటనే పోలీసులు స్పందించే విధంగా ప్రత్యేక అధికారులను కూడా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ సిబ్బంది ముందస్తుగా తనిఖీ చేస్తున్నారు. ఆయా పార్టీలు కూడా ఎన్నికలు ప్రశాంతంగా జరిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి ఎన్నికల బూతులను ఆయా పార్టీలు ఇండిపెండెంట్ అభ్యర్థులు వారి వారి ఏజెంట్లను కూడా సిద్ధం చేసుకున్నారు. సోమవారం ఉదయం 5: 30 నుంచి ఆయా పార్టీల ఏజెంట్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ ను నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం ఏడు గంటల నుంచి ఓటు వేసేందుకు ఓటర్లు పాల్గొనవచ్చు సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. వర్షం వస్తే ఎన్నికల సామాగ్రి తడవకుండా అధికారులు తగిన ఏర్పార్లను చేశారు.

## ఓటర్ దేవుళ్ళ కరుణ ఎవరికో?

మొదటిపేజీ తరువాయి

ప్రచారంతో పాటు, సన్నాహాలు చేయడం తో ఈసారి పోలింగ్ శాతం పెరిగే అవకాశాలు మేండుగా ఉన్నాయి. మరి చూడాలి పెరిగే పోలింగ్ శాతం ఏ పార్టీకి మేలు చేస్తుందో.

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

సోమవారం పోలింగ్ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గ వారీగా సమస్యాత్మక బూత్‌లను గుర్తించి అక్కడ పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలింగ్ సమయంలో ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తే వారి భరతం పట్టేందుకు కూడా అధికారులు అన్ని అవసరాలను సిద్ధం చేశారని సమాచారం. మొత్తానికి అధికారుల చర్యల వల్ల ఈసారి పోలింగ్ శాతం భారీగా పెరిగే అవకాశం ఉంది. మరి ఓటర్ దేవుళ్ళు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని నేటి దినపత్రిక సూర్య యాజమాన్యం తరఫున విన్నవించుకుంటున్నాం.

## పోలింగ్ అధికారుల కష్టాలు తీర్చేదెవరు?

మొదటిపేజీ తరువాయి

ఎలా తమ సొంత గ్రామాలకు చేరాలని ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు సోమవారం రాత్రి తొమ్మిది గంటల నుండి ఒంటిగంట వరకు ప్రత్యేక బస్సులు నడిపితే అన్ని ప్రాంతాలలోని పోలింగ్ అధికారులు పోలింగ్ తర్వాత తమ సొంత ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉంటుందని, ఎంతో ప్రతిష్టాత్మకమైన పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి ప్రయాణానికి రవాణా సౌకర్యం లేకపోతే అంత అర్ధరాత్రిలో ఎక్కడ తలదాచుకోవాలని, కావున జిల్లా అధికారులు సోమవారం రాత్రి ప్రత్యేక రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని నలుగురు పోలింగ్ అధికారులు కోరుతున్నారు. మరి చూడాలి పోలింగ్ అధికారుల కష్టాలను ఎన్నికల అధికారులు తీరుస్తారో లేదో...

## భగ్గు మంటున్న నిత్యవసరాల ధరలు..!

### నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలు

బద్వేలు మేజర్‌న్యూస్: సామాజికంగా ఉన్నత వర్గాలు కొనుగోలు సామర్థ్యం అధికంగా ఉన్న ధనవంతులపే నిత్యవసర వస్తువుల ధరల్లో ఏర్పడే మార్పుల ప్రభావం పెద్దగా ఉండదు ఎటుచ్చి ఇబ్బందులకు గురైనది మాత్రం పేద మధ్యతరగతి ప్రజలు ప్రస్తుతం మార్కెట్లో బియ్యం ధర మేలు రకం అయితే దాదాపు 25 కేజీల టిక్కీ ధర రెండువేల రూపాయల వరకు పలుకుతుంది రంజాన్ ప్రభావంతో మసాలా దినుసులు ధర గణనీయంగా పెరిగింది నిత్యము అవసరమయ్యే వంట నూనెలు బగ్గు మంటున్నాయి లీటరు వేరుశనగ నూనె 220రూ ఇటీవల కాలంలోనే అన్ని రకాల నూనెల ధరలు 70 నుంచి 100 రూపాయల వరకు పెరిగిపోయాయి కందిపప్పు,మినప్పప్పు పెసరపప్పు తదితర పప్పు దినుసుల ధర 30 నుండి 40 శాతం పెరిగి పేదలకు దూరమయ్యాయి సాధారణంగా ధరల పెరుగుదలపై అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం కూడా ఉంటుంది యూరప్ దాన్యాకారంగా పిలవబడే ఉక్రెన్ ప్రభావంతో బియ్యం ధర ఒక్కసా రిగా పెరిగిపోయింది.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని రష్యా వద్ద ముడిచమురు కొనుగోలు చేయడంతో పెట్రోలు డీజిల్ ధరల్లో ప్రత్యేకమైన పెరుగుదల కనిపించకపోయినప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే రాష్ట్ర పన్ను అధికంగా ఉండడం వల్ల పెట్రోల్ ధర లీటరుకు 110 రూపాయలుగా ఉంది సాధారణంగా ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం వల్ల నిత్యవసరాలను బ్లాక్ మార్కెట్ కు తరలించే అక్రమార్కులకు కళ్లెం వేస్తుంది గతంలో చౌక దుకాణాలలో సాధ కారణంగా పేద మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే గోధుమ పామాయిల్ చక్కెర కంది పప్పు వంటి వస్తువులను సరఫరా చేస్తుండడం వల్ల బ్లాక్ మార్కెట్ వీరులు ఈ చౌక దుకాణాల ద్వారా పంపిణీ వస్తువులను నిల్వ వుంచే సాహసం చేయలేకపోయేవారు ఉక్రెన్ యుద్ధం వల్ల ఏర్పడిన బియ్యం గోధుమ వంటి ఆహార పదార్థాల కొరతను తమకు అనుకూలంగా అక్రమార్కులు మార్చుకుంటారని



ప్రభుత్వం భారత రైస్ పేరుతో సబ్సిడీ ధరకే బియ్యం అందించడంతో పాటు కరోనా కారణంగా ఏర్పడిన ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఉచిత రేషన్ బియ్యాని కూడా సరఫరా చేస్తున్న వల్ల బియ్యం ధరలో వచ్చిన మార్పు పేద వర్గాల పైన పెద్దగా ప్రభావం చూపలేక పోతుంది నాణ్యమైన బియ్యం కావాలని కోరుకునే మధ్యతరగతి ప్రజలు మాత్రం ఇబ్బందికి గురవుతున్నారు.ఎండల తీవ్రత పశుగ్రాసం కొరత వలన పాల ఉత్పత్తుల ధరలు సైతం సామాన్యుడి కి అందకుండా పోతున్నాయి కూరగాయలు ఇతర తల నుండి దిగుమతి చేసుకొని కూరగాయలు ధరలు మండిపోతుండడంతో స్థానికంగా దొరికే కూరగాయలు ఆకుకూరలతో సరిపెట్టుకోవలసి వస్తుంది మాస%శీ%హరులకు మాత్రం చికెన్ మటన్ ధరలో పెద్దగా పెరుగుదల లేనప్పటికీ విపరీతమైన ఎండల కారణంగా మాంసాహారాన్ని వినియోగించడం తగ్గించుకున్నారు.గతంలో మాదిరిగా అవసరమైన అన్ని నిత్యవసరాలు చౌక దుకాణాల ద్వారా సరఫరా చేసి ధరలను స్థిరీకరించి ప్రజల కొనుగోలు సామర్థ్యాన్ని పెంచకపోతే బడుగు జీవుల బతుకు బాధాకరంగా మారుతుంది.

# అక్రమాలకు నెలవుగా బద్వేలు రెవిన్యూ శాఖ...!

## రికార్డులు తారుమారు చేస్తున్న వైనం - అడిగింది ఇస్తే చాలు అన్నీ జరుగుతాయి

బద్వేలు మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన బద్వేలు పట్టణంలో చెప్పుకోదగిన విద్యాసంస్థలు ఫ్యాక్టరీలు వంటి ఏ విధమైన ఉపాధి అవకాశాలు లేనప్పటికీ పట్టణం చుట్టుపక్కల విస్తారంగా ఉన్న డీకేటి పట్టాల వ్యాపారం స్థానికులు కొందరికి ఉపాధి మార్గంగా మారింది చూస్తూ ఉండగానే ఎందుకు పనికిరాని ఏ విధమైన విద్య అర్హతలు లేని కొంతమంది మాటలు చెప్పడంలో ప్రావీణ్యం ఉంటే చాలు రాత్రికి రాత్రే డీకేటి వ్యాపారంలో లక్షలు సంపాదించి కద్దరు చొక్కాలు వేసుకుని దర్జాగా తిరగడం పట్టణంలో మరికొంతమందికి ప్రేరణగా నిలిచింది డీకేటి పట్టాలు కొన్నవారి దగ్గర 10 శాతం అమ్మిన వారి దగ్గర 10 శాతం తీసుకుంటూ మొత్తం వ్యాపారంలో 25 శాతం తమ జేబులో వేసుకుని దర్జాగా తిరిగే బూదలారులు బద్వేలు పట్టణంలో ఎక్కడపడితే అక్కడ కనిపిస్తారు సదరు సంపాదించిన డబ్బుతో రెవిన్యూ శాఖలోని దిగువ స్థాయి అధికారులు ప్రధానంగా వీఆర్వోలను లోబరుచుకుని వారి ద్వారా అక్రమ భూదందాకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. ఉదాహరణకు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామ పొలం 1769/1 సర్వే నెంబర్ లో ఉన్న ప్లాట్ నెంబర్ 35 ప్రభుత్వం ఊటుకూరు గంగమ్మకు కేటాయించింది కాలక్రమేనా వారికి సంబంధించిన కైపు బాబురావు సదరు స్థలాన్ని లబ్ధిదారుల అనుమతితో అభివృద్ధి చేసి బేస్ మటన్ నిర్మించి నిర్మాణ పనులు చేపట్టాలనుకున్నారు అయితే బద్వేలు రెవిన్యూ శాఖ ఈ తరహా అంశాలను ఆర్థిక ప్రయోజనాలుగా మార్చుకోవడంలో అందవేసిన చేయి కావడంతో ఆక్రమణదారులకు మద్దతుగా నిలవడంతో మొత్తం పరిస్థితి తిరగడబడింది వైసిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాజారెడ్డి మరికొందరు సదరుసలం తమదేనని దౌర్జన్యంగా అక్రమ కట్టడం నిర్మిస్తున్న రెవిన్యూ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు ఎక్కువగా మాట్లాడితే జేబుదొంగలను వదిలి హంతకులను పట్టుకున్నట్టు డీకేటి నీకు ఎలా వచ్చింది అంటూ రెవిన్యూ నిబంధనలో వల్లే వేస్తున్నారు.



ఆ తర్వాత విషయాన్ని పరిశీలిస్తే ఆక్రమదారుల నుండి భారీ ఎత్తున ముడుపులు రెవిన్యూ శాఖకు అందాయని అందరికీ తెలిసిన అంశమే తాను ఆర్డీవోగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆర్డీవో ఆకుల వెంకటరమణ డీకేటి అమ్మకాల కొనుగోళ్లపై ఉక్కు పాదం మోపుతానని జబ్బులు చర్చి చెప్పిన అంశం స్థానికులు మరిచిపోక ముందే యధావిధిగా లోపాయకారి రెవిన్యూ కుట్రలకు తన వంతు మద్దతునిస్తూ ప్రోత్సహిస్తున్నారనేటువంటి అపవాదు కూడా బద్వేలు పట్టణంలో ప్రభలంగా ఉంది గతంలో సదరు రెవిన్యూ అధికారి కూల్చివేసిన స్థలంలోనే ఆక్రమణదారులు బహిరంగంగా నిర్మాణ పనులు చేపడుతున్న సంబంధిత శాఖ నుంచి ఏ విధమైన చర్యలు లేకపోవడం చూస్తే స్థానిక ప్రజలు అనుకుంటున్నది ఈ అంశంపై జిల్లా రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యతలకు న్యాయం చేయకపోతే బద్వేలు రెవిన్యూ కుట్రలకు ఇప్పుడప్పుడే అడ్డుకట్టపడే అవకాశంలేదని స్థానికులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.

# బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్‌లో అధికరేట్ల అమ్ముతున్న దుకాణ యాజమాన్యులు..

# పట్టించుకోని ఆర్టీసీ అధికారులు..

బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ ఆర్టీసీ బస్టాండులో అమలుకు నోచుకోని ఎమ్మార్పీ ధరలు బద్వేలు ప్రాంతాలే కాకుండా నెల్లూరు బెంగళూరు వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో నిత్యం జనసమర్థంతో ఉండే బద్వేలు ఆర్టీసీ ప్రాంగణంలో దుకాణదారులు తమ ఇష్టమైన ధరలకు శీతల పానీయాలు, బిస్కెట్లు తదితర తినుబండారాల అమ్మకంలో నిబంధనలకు నీళ్లు వదిలి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు బహిరంగంగా అమ్ముతున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన ప్రయాణికులకు దుకాణదారులకు నిత్యం వివాదాలు చోటు చేసుకుంటున్నాయి సాధారణంగా ప్రజా ఉత్పత్తుల అన్నిటిపైన ప్రభుత్వం ఎమ్మార్పీ రిటైల్ ప్రైస్ ఆర్ఎంఆర్‌పి రికమండేడ్ మాక్సిమం రిటైల్ ప్రైస్ ధరలను ముద్రించి ఉన్నప్పటికీ కూలింగ్ చార్జీల పేరుతో శీతల పానీయాల మీద దుకాణం ఏర్పాటుకు నిర్వహించిన టెండర్లలో తాము అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టామని వీటన్నిటిని కలుపుకొని చెప్పిన ధరకు కొనుగోలు చేయాల్సిందేనని దుకాణదారులు ప్రయాణికులతో వాదనలకు దిగుతున్నారు పెరిగిన బస్సు చార్జీలతోనే కాకుండా ఎండ వేడిమిని తట్టుకోలేక గుక్కెడు నీళు తాగిన అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయవలసి వస్తుందని ప్రయాణికులు వాపోయారు ఆర్టీసీ ప్రాంగణంలో త్రాగునీటి వసతి కల్పించవలసిన అధికారులు దుకాణదారులకు మద్దతుగా ఏ విధమైన మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం విడ్డూరంగా ఉంది ఊరంతా చలివేంద్రాలను నిర్మించి దాతలు మంచినీటి వితరణ సౌకర్యం ఉచితంగా కల్పిస్తుంటే దోపిడీకి గురవుతున్న ప్రయాణికుల గురించి ఆర్టీసీ అధికారులు ఎందుకు విస్మరించారో అర్థం కావడంలేదు ఈ అంశంపై ఆర్టీసీ డిఎం ను వివరణ కోరగా ఆర్టీసీ ప్రాంగణంలో ఈ తరహా సమస్యలు ఏమైనా ఉంటే ద్రుష్టికి తీసుకురావాలని కంప్లైంట్ బుక్ ఏర్పాటు చేశామని ప్రయాణికులు ఎవరైనా అసౌకర్యానికి గురవుతే ప్రజలు అంశాన్ని ఫిర్యాదుల పుస్తకంలో నమోదు చేయాలని కోరారు ప్రయాణికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రజలు సహకరించాలని కోరారు.



# జిల్లా ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు మనందరి బాధ్యత

### జిల్లా ఎన్నికల అధికారి ఎం.అభిషిక్త్ కిశోర్

రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు మనందరి బాధ్యతని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... మనదేశంలో ప్రజాస్వామ్యం కోసం ప్రజలందరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రజలందరూ ఓటు వేసి తమ బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఓటు వేసే వారందరికీ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను కల్పించామన్నారు. కాబట్టి ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మనదేశంలో 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మంచి అవకాశం ఓటు హక్కు అని సందర్భంగా తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.



# తీవ్రమవుతున్న పశుగ్రాసం కొరత



వీరబల్లి, మేజర్‌న్యూస్: వర్షాలు ఎండమావులయ్యాయి.. చెరువులు, కుంటలు బీటలు వారాయి.. భూగర్భ జలాలు అండుగంటిపోయాయి.. సాగు భూములు బీళ్లుగా మారుతున్నాయి.. ఈ క్రమంలో పశుగ్రాసం కొరత తీవ్రమైంది.. పశుపోషణకు రైతన్నలు నానా తంటాలు పడుతున్నారు.. వేసవి వచ్చేయగానే ముందస్తు జాగ్రత్తలతో అన్నదాతల ను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందని పాడిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కీలకమైన అన్నమయ్య జిల్లా వీరబల్లి ప్రాంతాల్లోని పెద్దఎత్తున పశువులు, మేకలు, గొర్రెలు మేత లేక అలమటిస్తున్నాయి.జిల్లాలో రైతుల ప్రధాన జీవనాధారం పాడిపశువులు. బడుగు, బలహీనవర్గాల ప్రజలు పాల దిగుబడిపై వచ్చే ఆదాయంతో జీవిస్తున్నారు. నాలుగు నెలలుగా వరుణ దేవుడు కన్నెర్ర చేశాడు. దీనికితోడు రోజురోజుకు ఎండలు తీవ్రమై భూగర్భ జలాలు అడుగంటాయి. పచ్చిక బయళ్లు కనుమరుగయ్యాయి. మూగజీవులకు మేత కరవు కావడంతో అవి నానా తిప్పలు పడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లా వ్యాప్తంగా వరి పంట సాగు తగ్గింది. బోర్లు, వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటి పశుగ్రాసం సాగు చేయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు పశుపోషణ భారంగా మారింది. విధిలేని పరిస్థితుల్లో అధిక ధరలు వెచ్చించి పశుగ్రాసం కొనుగోలు చేసి పశువులకు మేత వేస్తున్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు

## పట్టించుకోని అధికారులు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :మండలంలోని వెల్లటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్ద దాసరి పల్లె చెరువు సమీపంలోని గాలేరు– నగరి కాలువ వద్ద నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నా అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి గాలేరు– నగరి కాలువ పనులను ప్రభుత్వం చేపట్టింది. కాలువ పనులు చేసేటప్పుడు ఇరువైపులా మట్టిని తవ్వి కట్టగా పోస్తారు. ఈ మట్టిని కొందరు అక్రమార్కులు అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. గత నెల రోజుల నుండి రాత్రి 9 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ట్రిప్పర్ల ద్వారా మట్టిని తరలించడంతో రోడ్డు వెంబడి ఉన్న తమపైర్లు దుమ్ము మూలంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రిప్పర్ల మూలంగా రోడ్లు పాడైపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రాత్రి వేళల్లో మట్టిని తరలించడం వల్ల ట్రిప్పర్ల శబ్దం వల్ల తమకు నిద్రాభంగం కలుగుతుందని పలువురు తెలిపారు. అక్రమ తరలింపు దారులు బలవంతులు కావడం వల్ల ఏమి చేయలేని నిస్సహాయ స్థితి నెలకొంది. సంబంధిత అధికారులకు ముడుపులు ముట్టడం వల్లే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో మట్టి అక్రమం రవాణా జరుగుతున్నా పోలీసులు గాని, రెవెన్యూ అధికారులు గాని పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాలేరు– నగరి అధికారులు ఏం చేస్తున్నట్లు? గాలేరు– నగరికాలువ నిర్మాణ పనులకు సంబంధించిన మట్టిని నిర్భయంగా కొందరు తరలిస్తున్నా ఆ శాఖ అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. దీని మూలంగా చేసిన పనినే మళ్లీ చేయాల్సి ఉంటుంది. లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

## ఓటు వేసేందుకు సర్వం సిద్ధం



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలోపోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. పోలింగ్ స్టేషన్లో వద్ద భారీకేడ్ల నిర్మాణం, తాగునీరు తదితర అవసరాలు కల్పించారు. ఆదివారం రైల్వే కోడూరు మండలంలోని ఉద్యాన కళాశాల ఆవరణంలో ఎన్నికల సిబ్బందికి ఈవీఎం బాక్సులను ఎన్నికల అధికారిని లీలారాణి అందజేశారు. రైల్వే కోడూరు ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట, మండలాలలో 252 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి 68 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. సెక్టార్ ఆఫీసర్లు 31 మంది ఉంటారన్నారు. వీరితోపాటు మైక్రో అబ్జర్వ్ వీడియో గ్రాఫర్లు 69 సమస్యాత్మక గ్రామాల్లో ఉంటారన్నారు. ఒక్క నార్మల్ పోలీస్ స్టేషన్లో ఒక్క పోలీసు, సమస్యాత్మక పోలింగ్ బూతులు వద్ద నాలుగు నుంచి ఐదు మంది పోలీసులు ఉంటారన్నారు. అభ్యర్థులు వాహనాలను పోలింగ్ కేంద్రం వద్ద నుంచి 200 మీటర్ల దూరంలో ఉండాలని తెలిపారు. ఈవీఎం లు సాంకేతిక పరంగా మొరాయిస్తే మరో ఈవీఎంలు అందుబాటులో ఈవీఎంలు సాంకేతిక లోపాలతో పని చేయలేకపోతే ఆ కంపెనీకి సంబంధించిన ఇంజనీర్లు అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్లు వారికి ఇచ్చిన స్లిప్పులతో పాటు ఫోటో గుర్తింపు ఉన్న ఏదైనా తీసుకుని వచ్చి ఓటు వేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. సోమవారం పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. వికలాంగులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రైల్వే కోడూరు టౌన్ లో మోడల్ పోలీస్ స్టేషన్లో రెండు ఏర్పాటు చేశామన్నారు. 170 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల అధికారి కేంద్రంలో టీవీలో ఈ 170 కేంద్రాలలో ఏమి జరుగుతుందో తెలిసిపోతుందని వివరించారు. ప్రశాంత పోలింగ్కు ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు సెల్ ఫోన్లు తెచ్చుకోకూడదని వివరించారు. గొడవలకు ప్రేరేపించే వ్యక్తులు వెబ్ కెమెరాల ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. కాబట్టి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని కోరారు..

# సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



వేంపల్లె, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 65 పోలింగ్ కేంద్రాల్లో త్రాగు నీరు, మౌలిక వసతులు కల్పించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే సిబ్బంది తగిన సలహాలు సూచనలు చేశారు. ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే ఇవీఎం మిషన్లు ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరాయి. సమస్యాత్మక ప్రాంతాలైన అలవలపాడు, రామిరెడ్డిపల్లి, కుప్పాలపల్లి గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో అధికారులు పర్యటించి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

# గాలి వాన బీభత్సంతో కుప్పకూలిన టెంట్లు

## ఊపిరి పీల్చుకున్న అధికారులు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందులలో గాలి బీభత్సం సృష్టించడంతో తాత్కాలిక టెంట్లు కుప్పకూలి, కుర్చీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. అప్పటికే ఎన్నికల సామాగ్రిని బస్సులో చేర్చడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం జేఎన్టీయూ కళాశాలలో ఎన్నికల సామాగ్రి ని ఎన్నికల అధికారులకు పంపిణీ చేసినందుకు తాత్కాలిక టెంట్లను ఏర్పాటు చేశారు. వర్షం వచ్చే సూచనలు ఉండడంతో ముందుగా అధికారులు గ్రహించి వర్షం పడే సమయానికి ఎన్నికల సిబ్బంది వారికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి కిట్లతో బస్సులు ఎక్కడంతో ఎన్నికల సామాగ్రి వానకు తడవకుండా చేయడం జరిగింది.

# ఈవీఎంలు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి

## ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్





రాజంపేట/రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : ఈవీఎంలు ఆదివారం సాయంత్రంలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌లు ఎస్ జి మూన్, రవీందర్‌లతో కలిసి రాజంపేట పట్టణంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రైల్వేకోడూరు మండలంలోని ఉద్యానవన కళాశాలలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే 13వ తేదీ జరిగే సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రి ఈరోజు సాయంత్రం లోపు అన్ని పోలింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని రూట్ మ్యాప్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన అధికారులు, సిబ్బంది ఎట్టి పరిస్థితులలో ఈరోజు రాత్రి లోపు ఎన్నికల సామాగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈవీఎంలు తరలించే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ఈవీఎంల పంపిణీ అత్యంత పగడ్బందీగా జరగాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేయడం జరిగిందని పోలింగ్ రోజు ఎటువంటి చిన్న సమస్యలు తలెత్తకుండా పోలింగ్ నిర్వహించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి : ఎస్పీ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సమస్యత్మకమైన గ్రామంలలో ఆదివారం ఎస్పీ సిద్ధార్థ కౌశల్ సందర్శించారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచనలు చేశారు. మీరందరికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ప్రలోభాలకు భయానికి లోన్ కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని, ఎవరి ప్రలోభాలకు బెదిరింపులకు భయపడొద్దు అని తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన యడల పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా ఎస్పీ మండలంలోని పెద్దన పాడు చిలమకూరు గ్రామాలను సందర్శించారు.

# పులివెందులకు చేరుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన సతీమణి వైయస్ భారతి ఆదివారం సాయంత్రం పులివెందుల కు చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం ఓటు హక్కును వినియోగించుకోవడానికి పులివెందులకు విచ్చేశారు. భాకరాపురంలోని జయమ్మ కాలనీలో అంగన్వాడీ రెండో సెంటర్లో 138 బూత్ నెంబర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్న ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి , భారతి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అదే పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.